తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
03 జనవరి 2026

పేజీలు : 12

# అభివృద్ధి వేగవంతం




## జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**హుస్నాబాద్ జనవరి 2 జనం సాక్షి :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యలతో పాటు ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, హెల్త్ సబ్ సెంటర్లు, అంగన్వాడీ టాయిలెట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మ తులు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు, జీపి భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, వివిధ రహదారుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే మొదలుపెట్టాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ కాంట్రాక్టర్లు వేగంగా పనులు పూర్తిచేయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద చేపట్టిన పీహెచ్‌సీల మేజర్, మైనర్ రిపేర్లను కూడా వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారి నిర్మాణాలను నిర్ధిష్ట



కాలంలో పూర్తిచేయాలని తెలిపారు. హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు నిర్మించనున్న నాలుగు వరుసల రహదారి పనులలో భాగంగా ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్ల తొలగింపు వంటి పనులను సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి చేసి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్లేందుకు రహదారి నిర్మాణం, మిగతా 6లో..




# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్

## మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2 (జనం సాక్షి):** అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నియోజకవర్గానికి సంబంధించిన సాండ్ బజార్‌ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. మెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్‌కి సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు మిగతా 6లో..

# చెరువు కబ్జాపై అధికారుల తనిఖీ

## అధికారుల హెచ్చరికలను పట్టించుకోని యాజమాన్యం




**తూప్రాన్ జనవరి 2(జనం సాక్షి):** ముప్పిరెడ్డిపల్లి గ్రామ చెరువు కబ్జాకు గురై వారం రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యం వహి ంచడంపై గ్రామస్థులు శుక్రవారం మరోసారి ఆందోళనకు దిగారు. పరిశ్రమ యజమా నులతో గ్రామ చెరువు ఎలా కబ్జా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరిశ్రమ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. లో గేటు పెట్టీ రైతులు పాడి పశువులకు మత్స్యకారులకు ఇబ్బందికి గురి చేస్తున్న పరిశ్రమపై మండిపడ్డారు. పరిశ్రమ యజమానులతో వాగ్వివాదానికి దిగి ఆందోళన చేపట్టారు. ఇరిగేషన్ అధికారులు డీఈ శ్రీకాంత్ యజమానితో ఫోన్‌లో మాట్లాడి మీకు ఎటువంటి అనుమతులు లేవు గ్రామానికి సంబధించిన చెరువులోకి వెళ్లకుండా గేట్ ఏర్పాటు చేసే అధికారం లేదని హెచ్చరించారు. మిగతా7లో

# విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జనవరి 2 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఏడాది పాలన, ఈ సంవత్సరంలో చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికలపై వివరించారు. విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేలా విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేశామన్నారు. టీబీ నిర్మూలన కోసం స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మిగతా 6లో..



# ఇంద్రేశంలో ఇదెలా..?

కోర్టు వివాదంలో భూములు .. మున్సిపల్ పరిధిలో అక్రమాలు

దశాబ్ద కాలంగా నలుగుతున్న ప్లాట్లలో నిర్మాణ అనుమతులు ఎలా ఇస్తారు ?

రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతూ అమాయకుల ఆస్తులను కాజేస్తున్న దోపిడీదారులు

అక్రమార్కులకు వంతపాపడుతున్న ఇంద్రేశం మున్సిపల్ అధికారులు

3



# ఆరోగ్య శాఖ ల్యాబ్ టెక్నీషియన్‌ల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్ జనవరి 2 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల 2026 సంవత్సరపు దినసరి క్యాలెండర్‌ను శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా అన్ని రకాల వ్యాధి నిర్ధారిత పరీక్షలు జరిపి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుటలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ సంఘం అధ్యక్షులు పి. కళ్యాణ్ కృష్ణా రావు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీనివాసులు ఉపాధ్యక్షులు నారాయణ, ఆంజనేయులు, సహాయ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, సభ్యులు నాగరాజ్, శశి కుమార్, శ్రావణ్ కుమార్, సత్తయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ ఓ. శ్రీనివాసులు, రాజగోపాల చారి, ఆకుతోట మధుమోహన్ పాల్గొన్నారు.

# బీరంగూడ స్మశాన వాటిక అభివృద్ధి చేయండి

**- ఉప కమిషనర్ దిలీప్ కుమార్‌కు వినతి**
**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**



**సంగారెడ్డి, జనవరి 02 (జనం సాక్షి)**
బీరంగూడ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ తెలిపారు. శుక్రవారం నూతనంగా ఉప కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్‌ను బీజేపీ నాయకులు పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు అమీన్ పూర్ బీరంగూడ డివిజన్లలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. ముక్యంగా బీరంగూడ స్మశాన వాటిక చెత్తకుప్పలు చెట్లతో నిండిపోయి బురదగా మారడంతో దహన కార్యక్రమాలు నిర్వహించే ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కావున తక్షణమే బీరంగూడ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలనీ రోడ్లు వేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్ బీజేపీ, బీరంగూడ డివిజన్ కన్వీనర్ ఆగరెడ్డి, కో కన్వీనర్ రమేశరెడ్డి, గోపి, కొత్త రమేష్ ,లక్ష్మణ్ గుప్తా, రఘు పటేల్ ,లక్షమయ్య ,మహేష్ ,బంటు, ప్రవీణ్, పెద్దవీరేష్ ,గోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సామూహిక సీమంతాలు

## చేయించిన కొప్పులపల్లి గ్రామ సర్పంచ్ జీడిపల్లి శోభ నరసింహారెడ్డి



**వెల్దుర్తి 2 జనవరి జనం సాక్షి :** మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలోని అంగన్వాడీ స్కూల్లో గర్భిణులకు సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శోభ నరసింహ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గర్భిణులకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టబోయే శిశు వులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని సేవించాలని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని డాక్టర్లు ఇచ్చిన సూచనలు పాటించాలని ఆమె గర్భిణులకు సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్‌కి కొప్పులపల్లి హైస్కూల ఉపాధ్యాయులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఖిల్లా నుండి పోలేపల్లె సెజ్‌కు బస్సు

**ప్రారంభం చేసిన సర్పంచ్ ఆగారం పద్మమ్మ**




ఖిల్లా ఘనపురం, 2 జనవరి, (జనం సాక్షి):
ఖిల్లా ఘనపురం మండల కేంద్రం నుండి పోలేపల్లి సెజ్ జీవనోపాధి కోసం ఫార్మర్ కంపెనీళ్లలో పనిచేస్తున్న కొత్తగా పనికి వెళ్ళబోతున్న వారికీ, ఖిల్లా సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో గ్రామం నుండి షిఫ్ట్ వైస్ గా బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు, నిరుద్యోగులు, యువతీ




యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఖిల్లా సేవ సమితి సభ్యులు రాగిరి పెద్ద రాజు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ గ్రామం నుండి బ్రతుకుదేరువు కోసం నిత్యం జడ్చర్ల పోలేపల్లి సెజ్ కు చాలా మంది వెళ్లి వస్తున్నారు సిఫ్ట్‌వైస్‌గా అక్కడికి వెళ్లాలంటే ప్రయాణం చాలా ఇబ్బందిగా మారింది. పోలేపల్లి పర్మ కంపనిలో ఎచ్. ఆర్. గా పనిచేస్తున్న రాగిరి పెద్ద రాజు తిరుపతయ్య లు ఇక్కడ స్థానికులే కావడంతో పని చేస్తున్న వారికీ కొత్తగా పని చేసే వారికీ కూడా ఈ బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగప డుతుంది. గ్రామ ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆగారం పద్మమ్మ, రాగిరి పెద్ద రాజు, రాగిరి తిరుపతయ్య, రాగిరి శ్రీనివాసులు, కోరిగేలా గోపాల్, కుంచరపు శివ, ఉప సర్పంచ్ గోనెలా మంజుల, బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణ య్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చి గౌడ్,లచ్చి రెడ్డి, క్యామా శ్రీరాములు,మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, బుచ్చి బాబు గౌడ్, రాజు,వార్డు సభ్యులు ప్రతాప్, లింగ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనాతుని గుట్ట పైకి మట్టి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖిల్లా ఘనపురం, 1, జనవరి, (జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని తిరుమలయాపల్లి గ్రామంలో వున్న తిరుమలనాథ స్వామి గుట్ట పైకి స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎం.పి.టి. సి.ఒమేష్ మాట్లాడుతూ వనపర్తి శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాడిపర్తి సాయి చరణ్ రెడ్డి సహకారంతో గుట్టపైకి మట్టి రోడ్డు పనులను ప్రారంభించం అని అన్నారు. ప్రతి సం వత్సరం సంక్రాంతి పండుగను తిరుమలయా



గుట్టపై అంగరంగ వైభావంగా జరుపు కుంటామని తెలిపారు. స్థానిక గ్రామ ప్రజల నాయకులు భక్తులు అడిగిన వెంటనే స్పందించి ఇరువురు నాయకులు మట్టి రోడ్డు వేపించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొల్గరా ఓమేష్ సత్యయ్య,శ్రీను, రాము, వెంకటయ్య,శంకర్, రామస్వామి, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి పడి పూజ



**ఖిల్లా ఘనపురం, 1 జనవరి, (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక కుమ్మరి విధి శ్రీ ఆంజనేయ స్వామి పడి పూజ కార్యక్రమాన్ని గురువారం దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతేక పడి పూజ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ పాల్గొన్నారు అనంతరం అయన చేతుల మీదుగా ప్రతేక అభిషేకం చేశారు. గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజినేయ స్వామి మాల ధర భక్తులు స్థానిక సర్పంచ్ ఆగారం పద్మమ్మ పూజలో పాల్గొన్నారు. నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్,ఆగారం ప్రకాష్, లచ్చి రెడ్డి, పోల్చటి శ్రీవాసులు బుచ్చి బాబు గౌడ్,క్యామా శ్రీరాములు, చెన్నయ్య, గోపాల్, కేశవులు, అరవింద్, కుమ్మరి రాజు, మహేష్, శ్రీను, ప్రతాప్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రేశంలో ఇదెలా..?

## కోర్టు వివాదంలో భూములు.. మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు

**దశాబ్దాలుగా కోర్టుల్లో నలుగుతున్న ప్లాట్లలో అధికారులు అనుమతులెలా ఇస్తారు?**

**రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతూ అమాయకుల ఆస్తులను కాజేస్తున్న దోపిడీదారులు**

**అక్రమార్కులకు వంతపాడుతున్న ఇంద్రేశం మున్సిపల్ అధికారులు**

**వివాదాస్పద భూమిని కొన్న ఓ పోలీసు ఉన్నతాధికారి**

“ రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా అన్నట్టుంది ఇంద్రేశం మున్సిపల్ అధికారుల తీరు..! అన్నీ తానై చక్రం తిప్పుతున్న ఓ మున్సిపల్ శాఖ అధికారి.. నిబంధనలకు నీళ్లొదులుతూ ఇష్టారీతిన వ్యవహరించిన వైనం ఒక్కొక్కటిగా వెలుగుచూస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు, రెవెన్యూ విభాగంలో లోటుపాటులను ఆసరాగా చేసుకుని దౌర్జన్యంగా కబ్జాలు చేస్తున్నవారికి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరినీ నివ్వెరపరుస్తోంది. అనుమతుల్లేకుండానే అక్రమ కట్టడాలు దర్శనమిస్తుండటం, మున్సిపల్ ఉన్నతాధికారి కనుసన్నల్లోనే ఈ తతంగం నెరపడం వంటి బాగోతాలు ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో నిత్యకృత్యం.

పటాన్‌చెరు, జనవరి 2 (జనంసాక్షి)



ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ప్రధాన దారి పక్కనే ఒక మహిళ ప్లాటును ఆక్రమించి బిల్డింగ్ కడుతున్నారని, దానిని ఆపాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డికి, అనురాధ అనే మహిళ నెల రోజుల క్రితం ఫిర్యాదు చేసింది. ప్లాటులో ఎలాంటి నిర్మాణాలూ చేపట్టొద్దని స్టేటస్ కో ఆర్డర్ ఉందని, భవన నిర్మాణ పనులు ఆపాలని కాళ్లు మొక్కినా, మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని వాపోయింది. నెల రోజుల కాలయాపన అనంతరం ఇప్పుడక్కడ ఆమె ప్లాట్‌లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా కబ్జాదారులు అనుమతి లేకుండా అక్రమంగా సెల్లార్ నిర్మాణంతో మొదటి అంతస్తు వరకు రాత్రి పగలు తేడాలేకుండా భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగిస్తున్నారు. అనురాధ అనే మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పార్వతీపురం, సాయిల్యాండ్ స్కేప్ రెండు



వెంచర్ల మధ్య వివాదం దశాబ్దకాలం పాటు కోర్టులో కొనసాగుతోంది. భూమి పంచాయతీ కోర్టు పరిధిలో ఉండడంతో గతంలో ఉన్న పంచాయతీ అధికారులు ఎవరూ అనుమతులు ఇవ్వలేదు. మున్సిపల్‌గా మారిన అనంతరం భూముల విలువలు పెరగడంతో కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ అక్రమాలకు తెరలేపుతూ తనదైన శైలిలో ముద్ర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ రెండు రోజులపాటు సెలవుల్లో ఉండడంతో ఇదే విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి విశాల్ కుమార్ వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం పనులు కొనసాగిస్తున్న అర్పిత్ జైన్ అనే వ్యక్తికి గతంలోనే రెండుసార్లు నోటీసులు జారీ చేశామని, కూల్చివేస్తామని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు కూల్చివేతకు వెనుకాడుతున్నట్టు తెలిసింది. అనురాధ అనే మహిళ ప్లాటుకు సంబంధించి కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని ఉన్నతాధికారులతో సమీక్షిస్తానని చెప్పారు.



### వివాదాస్పద భూమిని కొన్న పోలీసు అధికారి ఎవరూ..?

రాష్ట్ర ముఖ్యమంత్రి బందోబస్తులో పనిచేస్తున్న పోలీస్ అధికారి ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న ప్లాటు తక్కువ ధరకు వస్తుందనే ఆశతో కోర్టు పరిధిలోని కమర్షియల్ ప్లాటును కొద్ది నెలల క్రితం కొనుగోలు చేశారు. తన అధికార బలంతో దానికి భవన నిర్మాణ అనుమతులు పొంది ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. ఆ ప్లాట్‌పైన అనురాధ అనే మహిళ గతంలో కోర్టులో కేసువేసి స్టేటస్ కో ఆర్డర్ ఉందని, ఆ పోలీస్ అధికారిపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. మున్సిపల్ కమిషనర్ కూడా పటాన్‌చెరు పీఎస్‌కు వెళ్లి అక్కడ సీఐతో ఈ విషయమై మాట్లాడారని సూచించినట్టు మహిళ పేర్కొంది. ప్లాట్‌లో అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నప్పుడు అడ్డుకోవాల్సింది మీరు కాదా..? అని సదరు మహిళ కమిషనర్‌ను నిలదీయడంతో అక్కడ పనులు చేపట్టింది ఓ పోలీసు ఉన్నతాధికారి అని చెప్పినట్టు తెలిపింది. ఈ వివాదం క్రమంగా గాలివానలా మారడంతో పోలీసు అధికారి తన పేరుపై రిజిస్ట్రేషన్ రద్దు చేయించారు. ఎవరి దగ్గర్నుంచి కొన్నారో తిరిగి వాళ్లపైనే ఉంచి పనులు కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఇతరుల ప్లాట్లను అక్రమ పద్ధతుల్లో కొని, తన ప్లాటులో నిర్మాణాలు చేపడుతూ ఒత్తిడికి గురిచేస్తున్నట్టు బాధిత మహిళ వాపోయింది. పిల్లల భవిష్యత్తు కోసం అని ప్లాటును కొనుగోలు చేస్తే కబ్జాదారులు కన్నేసినా అధికారులు చర్యలు చేపట్టడం లేదని, ఇక తనకు ఆత్మహత్యే శరణ్యమని బోరుమంది. ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తోంది.



### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో అక్రమాలు

కొత్తగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భవన నిర్మాణాల విషయంలో గృహ నిర్మాణ అనుమతుల కోసం వస్తున్న మేస్త్రీలు, బిల్డర్లు, వ్యాపారుల వారి వద్ద నుండి పెద్దఎత్తున వసూలు చేస్తున్నారని తెలిసింది. స్థానిక ప్రధాన పార్టీలకు చెందిన నాయకుల అండదండలతో మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు సంపాదించిన స్థానికులు తమ నాయకుల కనుసన్నుల్లో పనిచేస్తున్నట్టు, కార్యాలయంలో జరిగే అన్ని విషయాలను ఎప్పటికప్పుడు వారికి చేరవేస్తున్నారని తెలిసింది. గృహ నిర్మాణ అనుమతుల విషయంలో అధికారులతో బేరసారాలు వీరి ద్వారానే నడుపుతున్నట్టు సమాచారం. మున్సిపల్ కమిషనర్ కూడా గతంలో పనిచేసినచోట ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఇక్కడ నియమించుకుని అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడం గమనార్హం.





### అనుమతి జి+2.. కానీ బహుళ అంతస్తు..

గ్రేటర్ హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో పటాన్‌చెరు ఉండటం వల్ల ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చాలా కాలనీలో విస్తరిస్తున్నాయి. రాష్ట్రమంతా రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందనే అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. ఇక్కడ స్థిరాస్తి వ్యాపారం జోరుగా కొనసాగుతున్నది. రియల్టర్లు, మేస్త్రీలు, బిల్డర్లు పెద్దఎత్తున భూములు కొనుగోలు చేసి జి ప్లస్ టు అనుమతులు పొంది బహుళ అంతస్తులు, అపార్టుమెంట్ నిర్మిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా మున్సిపల్ శాఖ అధికారులకు తెలియదనుకోవడం సత్యదూరం. ఇవన్నీ వారి అండదండలతోనే జరుగుతున్నాయన్నది కూడా నిష్టూర సత్యం..!





# పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సదాశివపేట జనవరి 2(జనం సాక్షి)**
సదాశివపేట మండల పరిధి మాలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సంతోష్ గౌడ్ హాజరై విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు బ్యాగులు అందజేత






**సదాశివపేట జనవరి 2(జనం సాక్షి)**
రేషన్ షాపులో బియ్యం తెచ్చుకోవాలంటే సాధారణంగా వెంట బ్యాగ్ తీసుకెళ్తారు. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పర్యావరణహిత బ్యాగులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటాపురం, ఇశ్రితాబాద్ గ్రామాల్లో గ్రామ సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్, బలరాం అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేషన్ కార్డుదారులకు బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ బియ్యం కోసం వెళ్లేటప్పుడు బ్యాగులు తీసుకెళ్తే సరిపోతుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు మహేందర్, కట్టెకోసే శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, వార్డ్ మెంబర్లు, రేషన్ కార్డ్ దారులు పాల్గొన్నారు.

# ఉదయం 9 గంటలు గడిచిన కనిపించని సూర్యుని జాడ

**వెల్దుర్తి 1 జనవరి జనం సాక్షి**
వెల్దుర్తి మండల వ్యాప్తంగా పొగ మంచు కమ్ముకుంది. శుక్రవారం వాతావరణంలో ఏర్పడ్డ మార్పుల కారణంగా ఉదయం 9:00 గంటల వరకు కూడా గ్రామాలను మంచు దుప్పటి కమ్మేసింది. మంచు కారణంగా ఉదయం వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు కనిపించని స్థితిలో మంచు



కమ్ముకుపోవడంతో లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంచు దుప్పటి కారణంగా గ్రామాలు ఊటీ అందాలను తలపిస్తున్నాయి. చలి తీవ్రత విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చలి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలంతా ఈ పొగ మంచులో దూర ప్రయాణాలను మానుకోవాలని వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపారు.

# కాశీ మహా క్షేత్రంలో ఘనంగా 1301వ చండీ మహా యాగం

- ద్వాదశ పర్యాయం యాగం మొదటి రోజు ఘనంగా ప్రారంభం
- దేవి ఉపాసకులు, బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ

**తూప్రాన్ జనవరి 2 (జనం సాక్షి):**
కాశీ పుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో ద్వాదశ పర్యాయంగా నిర్వహించిన 1301వ చండీ మహా యాగం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభించినట్లు దేవి ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. పుష్య శుద్ధ చతుర్దశి శుక్రవారం రోజు నుండి ఈనెల 10 తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ మహాయాగం శ్రీ లలితా సేవా సమితి, తూప్రాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వారణాసి మహా కాశీ క్షేత్రంలోని దశ అశ్వమేధ ఘాట్ రోడ్డులో ఉన్న త్రిప్తి లాడ్జి యాగ వేదికగా నిలిచింది. ఈ యాగానికి దేవి ఉపాసకులు, సహస్ర యాగభూషణ, సహస్ర యజ్ఞ స్వరాట్, విద్యా శిరోమణి, ఆర్ష ధర్మ ప్రభాసకులు, సహస్ర చండీయాగ శిరోమణి, స్వర? కంకణ,గండపెండేర సత్కార గ్రహీత, యజ్ఞ సామ్రాట్, శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయ వ్యవస్థాపకులు అయిన బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ నేత ృత్వం వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో కాశీ క్షేత్రంలో గతంలో ప్రథమం, 01-02-2010, ద్వితీయం, 15-01-2012, త ృతీయం, 20-11-2014, చతుర్థం, 13-05-2016, పంచమం, 19-01-2019, షష్టి, 09-01-2020, సప్తమం, 27-01-2021, అష్టమం, 24-01-2022, నవమం, 07-01-2023, దశమం, 03-02-2024, ఏకాదశం, 10-01-2025న నిర్వహించగా, ద్వాదశ పర్యాయం 1301వ, చండీ మహా యాగం జనవరి 2న విజయవంతంగా ప్రారంభమైందని తెలిపారు. ఈ యాగంలో భాగంగా మండల కాల ఉపవాస సహిత మౌన దీక్షలు మూడు దశల్లో నిర్వహించారు. ప్రథమ పర్యాయం స్వగ ృహం తూప్రాన్‌లో, ద్వితీయ పర్యాయం కాశీ క్షేత్రంలో, త ృతీయ పర్యాయం శ్రీ లలితా పరమేశ్వరి




ఆలయంలో నిర్వహించారు. ఈ సందరరేగా బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ కాశీ క్షేత్రం మహత్యం గురించి మాట్లాడుతూ కాశీ (వారణాసి) భారతదేశంలోని అత్యంత ప్రాచీనమైన, పవిత్రమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం అన్నారు. ఇది మోక్షదాయక క్షేత్రంగా శాస్త్రాలు ఘనంగా కీర్తిస్తాయన్నారు. శివుని నిత్య నివాసం కాశీకి అధిపతి కాశీ విశ్వేశ్వరుడు (శివుడు). "అవిముక్త క్షేత్రం"గా పిలువబడే కాశీని శివుడు ఎప్పటికీ విడిచిపెట్టడు అని పురాణాలు చెబుతాయన్నారు. గంగానది మహిమ గురించి వివరిస్తూ .. కాశీ గంగా తీరంలో ఉందన్నారు. గంగానదిలో స్నానం చేయడం, గంగాజలాన్ని సేవించడం పాపనాశకమని విశ్వాసం వ్యక్తం చేశారు. గంగాతీరంలోని ఘాట్లు ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకలు అని వివరించారు. ఓం తారక మంత్రం, మోక్ష ప్రసాదం కాశీలో దేహ త్యాగం చేసినవారికి శివుడు స్వయంగా తారక మంత్రం ఉపదేశించి మోక్షం ప్రసాదిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు. జ్ఞానం, భక్తి, వైరాగ్యం కాశీ జ్ఞానానికి, భక్తికి, వైరాగ్యానికి కేంద్రం అని తెలిపారు. అనేక మహర్షులు, సంతులు ఇక్కడ సాధనలు చేశారనీ తెలిపారు. కాశీ దర్శనం పాపక్షయం, గంగాస్నానం,శుద్ధి, కాశీలో మరణం, మోక్షం లభించే ఆధ్యాత్మిక దైవ పుణ్య క్షేత్రం అని అన్నారు. "హరహర గంగే, శివశివ గంగే, శివాయ గురవే నమః" అనే బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ నినాదాలు కాశీ పుణ్యక్షేత్రంలో మారుమ్రోగాయి. ఈ మహాయాగ కార్యక్రమంలో పురోహితులు శ్రీధర్ శర్మ, ఏ.ఎస్.ఎన్. మూర్తి, రామకృష్ణ శర్మ, బి. నాగేంద్ర శర్మలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో 30 యూనిట్ల రక్తం సేకరణ






**- జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్**

**నాగర్ కర్నూల్ జనవరి 2 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం నాడు బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంను డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.శేఖర్ ప్రారంభించారు.

ఈ శిబిరంలో ఆస్పత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.హనుమంతు రావు, నాగర్ కర్నూలు జిల్లా లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ హాకీమ్ విశ్వప్రసాద్, అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సభ్యులు ప్రేమ్ కుమార్ రెడ్డి, మౌనిక రెడ్డిలు స్వయంగా రక్తదానం చేశారు. జిల్లా యువశక్తి సభ్యులు యువత, ఆస్పత్రి నర్సింగ్ అధికారులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వైద్యులను, నర్సింగ్ అధికారులను, యువతను, లైన్స్ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. రక్త దాతలకు బ్లడ్ డోనర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఏ. రోహిత్, లైన్స్ క్లబ్ ప్రాంతీయ సభ్యులు, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, రాధాకృష్ణ, తేప్ప శ్రీనివాసులు, దర్శి రాజయ్య, లక్ష్మీ నరసింహ గౌడ్, యువశక్తి సభ్యులు మధు, నర్సింగ్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఆంజనేయులు గౌడ్, ఫయాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కండి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు



**మక్తల్, జనవరి 02 (జనంసాక్షి)** త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వారి నివాసంలో జరిగిన మక్తల్ మున్సిపల్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం హయంలో మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల్లో చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు వెళ్లాలని వారు సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వము గతంలో ఎప్పుడూ లేనివిధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మక్తల్ మున్సిపాలిటీని తీసుకొచ్చిన చరిత్ర కూడా బిఆర్ఎస్ పార్టీదేనని ఆయన తెలిపారు. ఆయా వార్డుల్లో నీ ప్రజలను చైతన్యం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420, 6 గ్యారెంటీ వాగ్దానాలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా రైతులకు, మహిళలకు, యువతకు విద్యార్థులకు చేసిన మోసాలను ఓటర్ల దృష్టికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలపైన ఉందని తెలిపారు. వార్డుల్లో ఉన్నటువంటి ఓటర్ల జాబితాలను క్షుణంగా పరిశీలించి దొంగ ఓట్లు ఉంటే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు. పార్టీ ఆదేశాల అనుగుణంగానే ప్రతి కార్యకర్త నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి నరసింహ గౌడ్, పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, ఆయా వార్డులకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

– ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 2(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 30పోలీస్ యాక్ట్ అమలులో ఉందని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ తెలిపారు.ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమా వేశాలు, బహిరంగ కార్యక్ర మాలు, సభలు జిల్లాలో నిషేధం అని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఈ సందరేగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జనవరి 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అను మతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహిం చడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడతా యని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించా లన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# పాత ఆస్పత్రి భవనంలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం



**నారాయణపేట జనవరి2(జనం సాక్షి):** జిల్లా కేంద్రంలోని నారాయణపేట పాత జిల్లా ఆసుపత్రిలోని ఓపి విభాగంలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. జయచంద్ర మోహన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. సదాశివ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ కే.హనుమంతు, డిస్ట్రిక్ట్ ఆర్టీఓ డైరెక్టర్ రాజేష్, కమిటీ సభ్యులు కృష్ణా కొర్వార్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ శరణప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి జయ చంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ఇకముందు జిల్లా ఆసుపత్రిలోనే ప్రజలకు గర్భిణుల సేవలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,బాలింత సేవలు, ఓపిఐపి సేవలు, ల్యాబ్ సేవలు,(134 రకాల టెస్టులు) ఎన్‌డిడి సేవలు, ఆయుష్ విభాగానికి సంబంధించిన సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ సేవలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ఈ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని, అవసరమైతే మరిన్ని సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# ఈనెల8న నాగర్ కర్నూలులో ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ జనవరి 2 (జనంసాక్షి):** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులో గల శోభ ఆప్టికల్‌లో ఈ నెల 8న గురువారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పొరగల వారిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్‌కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**రాజాపూర్, జనవరి 2(జనంసాక్షి) :** రాజాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. భూ సమస్యల రికార్డులు తనిఖీ చేసి ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే, పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ భూములు మండల పరిధిలో ఎక్కడెక్కడ ఎంత ఉన్నదని ఆరా తీశారని తహశీల్దార్ రాధాకృష్ణ తెలిపారు.

# జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు శశిరేఖ



**మక్తల్, జనవరి 02 (జనంసాక్షి)** మక్తల్ మండలంలోని కర్ని జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన శశిరేఖ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ 28 నుండి 30వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చేరువు మైత్రి గ్రౌండ్స్ జరిగిన 44వ జూనియర్ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో నారాయణపేట జిల్లా కర్ని ఉన్నత పాఠశాల విద్యార్థిని శశిరేఖ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు తరపున పాల్గొని అసమాన క్రీడా ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైందని పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి. రూప తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ ఖోఖో కోచ్ బి.రూప మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రతినిత్యం ఖోఖో క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన శశిరేఖ ఈనెల1 నుండి 5 వరకు బెంగళూరు గుంజూరులో జరుగనున్న 44వ జాతీయ స్థాయి జూనియర్ ఖో-ఖో పోటీల్లో పాల్గొంటుందని పిడి బి.రూప తెలిపారు. శశిరేఖ జాతీయస్థాయి ఖోఖో క్రీడల్లో పాల్గొనడం ఇది 4వ సారి అని తెలిపారు. జాతీయస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన శశిరేఖను, అందుకు కృషిచేసిన బి.రూపను పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ రాధ దత్తురామ్ అభినందించారు.



## వరికోలు నూతన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి ఘన సన్మానం

**కోహెడ జనవరి 02:(జనం సాక్షి):**
మండలంలోని వరికోలు గ్రామ నూతన సర్పంచ్, పాలకవర్గాన్ని కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల - జయరాజు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సుధగోని దేవరాజు, ఉపసర్పంచ్ ఆలేటి కృషా?రెడ్డి, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ, తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు , గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

## తాత్కాలిక ఉపాధ్యాయుల నియామకం



**మక్తల్, జనవరి 02 (జనంసాక్షి)**
ఊట్కూర్ మండల పరిధిలోని చిన్నపోర్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత నేపథ్యంలో నలుగురు తాత్కాలిక ఉపాధ్యాయులను (విద్యా వాలంటీర్లను) ఇవాళ నియమించినట్లు ఊట్కూర్ మండల విద్యాశాఖ అధికారిని మాధవి తెలిపారు. ఉపాధ్యాయుల కొరత తీర్చాలని సర్పంచ్ గాండ్ల నికిత ప్రశాంత్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కోరడంతో ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల నికిత ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిరేఖ, ఉపాధ్యాయుడు నరసింహులు వార్డు సభ్యుడు బందే నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనానికి స్పందన

**రాజాపూర్, జనవరి 2 (జనంసాక్షి) :**



“ప్రమాదపుటంచున ప్రయాణం నూతన సంవత్సరంలో నైనా మారేనా” అనే వార్తా కథనానికి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ యాజమాన్యం స్పందించి మట్టితో గుంతలను పూడ్చి తమ వంతు సహాయం అందించామని అన్నారు. మా పరిశ్రమ ముందు రోడ్డు పై గుంతలు లేకుండా చూసుకుంటామని తెలిపారు. బీటీ రోడ్డు అయ్యే వరకు వాహనదారులకు కొంత ప్రమాదం తప్పే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.



గురువారం 01 జనవరి 2026 5

ప్రమాదపుటంచున ప్రయాణం...
నూతన సంవత్సరలో నైనా మారేనా ?

జనంసాక్షి 01 Jan 2026 - Page 5



## ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్





అన్నారు. ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం ఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను ధర రూ.1200 చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందుబాటులోకి తెస్తామన్నారు. లబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుందన్నారు. ప్రతిఒక్కరూ టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవాలన్నారు. లక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలోని సేవలు జీవితకాలం గుర్తింపునిస్తాయి



**- కొల్చారం మండలం తపస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**

**మెదక్, జనవరి 2 (జనం సాక్షి):**
విధి నిర్వహణలో చేసిన సేవలు జీవితకాలం గుర్తింపు ఇస్తాయని... ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని కొల్చారం మండల తపస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఏటిగడ్డ మందాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా తపస్(తపస్)కొల్చారం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తపస్ కొల్చారం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాల్ రెడ్డి స్థిత ప్రజ్ఞులని సమయపాలన పాటించేవారు అని అన్నారు. అతను చేసిన సేవలను గుర్తించి గౌరవించారు. మెదక్ జిల్లా తపస్(తపస్)ఉపాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి , కొల్చారం మండల విద్యాధికారి ఉమారాణి, రంగంపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, ఏనగండ్ల ప్రధాన ఉపాధ్యాయురాలు అంబికా సోని, రంగంపేట హై స్కూల్ ఉపాధ్యాయుడు నరేష్ చారి పాల్గొన్నారు.

## అభివృద్ధి వేగవంతం

అర్చులు, సుందరీకరణ తదితర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. నేషనల్ హైవే సిద్దిపేట-ఎల్కతుర్తి మార్గంలో 85 శాతం రహదారి పనులు పూర్తయ్యాయని, పందిళ్ల టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ అటవీ ప్రాంత క్లియరెన్స్ తీసుకుని మిగిలిన రోడ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే రోడ్డుకు అడ్డుగా ఉన్న విగ్రహాల తొలగింపుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులతో సమావేశమై, అందరి సమక్షంలో సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉపకేంద్రాల పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గౌరవెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఆయిల్‌పామ్ సాగు విషయంలో ఉద్యానవన శాఖకు కేటాయించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత

**సంక్షేమ కార్యక్రమాలు :** అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. మహిళా సంక్షేమం, ఆర్థిక బలోపేతానికి చర్యలు చేపడుతున్నామన్నారు. మన్ననూర్, సోమశిల టూరిస్ట్ ప్రాంతాల్లో మహిళల కోసం క్యాంటీన్ల ఏర్పాటు. కల్వకుర్తి, మన్ననూరులో పెట్రోల్ బంకుల ఏర్పాటు. సింగోటంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టు. విద్యార్థులకు దుస్తుల పంపిణీ. ఇందిర సౌరగిరి జలవికాసం పథకం ద్వారా హార్టికల్చర్ తోటల అభివృద్ధి. వ్యవసాయ రంగంలో సుమారు 8 వేల ఆఒఎఫ్ఆర్ భూముల్లో 2 వేల ఎకరాల్లో అవకాడో, దానిమ్మ వంటి పండ్ల తోటలకు ప్రాధా న్యత. జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలను ప్రతిరోజూ వెల్లడిస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అక్రమాలకు పాల్పడే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పాలన, ఎన్నికలు :** ఇటీవల ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూభారతి స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోందన్నారు. జిల్లాలో 3 వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజూ ఒక మండలం చొప్పున స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ చేపడుతున్నామన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు 8వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.

## వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యేకి వినతి

**వెల్దండ జనవరి 02 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని గాన్ గట్టు తండా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలిసి తండా బ్రిడ్జి నిర్మాణం కోసం, గాన్ గట్టు తండా నుంచి ఒంటిగుండు తండా,బద్రిగాని తండా,ఇసుకబోడు తండా డాంబరు రోడ్డు నిర్మాణం కోసం, గాన్ గట్టు తండా అతి పెద్ద సమస్య సెల్ ఫోన్ టవర్ నిర్మాణం కోసం ఎమ్మెల్యేకి తండా గ్రామ పెద్దలు కలిసక సరే అని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక లచ్చిరామ్ నాయక్, ఉప సర్పంచ్ భూరిలోక్య నాయక్, వార్డు నెంబర్ లక్ పతి నాయక్, రమేష్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మీ లాలు నాయక్, గోర్య నాయక్, సంతోష జబ్రు నాయక్,బీచని సిద్దు నాయక్, గ్రామ పెద్దలు భీముడు నాయక్, చిన్న హథీరాం మహారాజ్, వెంకయ్య గారు, బక్క నాయక్, రాము నాయక్, చంద్రు నాయక్, బీచ్య నాయక్,తర్య నాయక్,రాజు నాయక్, రేసు నాయక్, శివ నాయక్, రాజు నాయక్ , రమేష్ నాయక్, సేవా లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సరిసమానంగా ఎరువులు అందించాలి

**- బీఆర్ఎస్ డిమాండ్**



**హుస్నాబాద్, జనవరి 2 జనం సాక్షి:** రైతులకు సరిసమానంగా ఎరువులు అందించాలని, ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి పూజకి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, ఎరువులకు ఎలాంటి లింకులు పెట్టకుండా రైతులకు నేరుగా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు ఎరువులు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు అవసరమైన యూరియాను సక్రమంగా అందించలేకపోతోందని విమర్శించారు. గత వర్షాకాల సీజన్‌లో రైతులకు సరిపడా ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రోజుల తరబడి ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరిగినా ఒక్క బస్తా కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడమేనని ఆరోపించారు. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి మళ్లీ వచ్చేలా కనిపిస్తోందని, వరి నాట్లు వేసి దాదాపు నెల రోజులు గడుస్తున్నా రైతులు యూరియా బస్తాల కోసం ఫర్టిలైజర్ షాపులు, అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూపన్ కార్డు ద్వారా ఒక ఎకరానికి రెండున్నర బస్తాల యూరియా మాత్రమే మంజూరు చేస్తోందని, కానీ వాస్తవంగా ఒక ఎకరానికి కనీసం నాలుగు బస్తాల యూరియా అవసరమవుతుందని తెలిపారు. ఏ దుకాణానికి వెళ్లాలో స్పష్టత లేకపోవడమే కాకుండా, యూరియా ఎప్పుడు వస్తుందన్న సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు. వచ్చిన యూరియాలో సగం బస్తాలను దుకాణ యాజమానులే బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ప్రచారం ఉందని, గతంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగిందని గుర్తు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ యూరియాను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ దుకాణాల యాజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లి రెడ్డి మోహన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జాపై అధికారుల తనిఖీ



పరిశ్రమ దగ్గరికి చేరుకున్న ఏఈ విజయ్ ఆర్ఐ దీక్షిత్ గేట్ తీసేయాలని పరిశ్రమ వారికి సూచించారు.వెంటనే గేటును తొలగించాలని హెచ్చరించారు.

**అధికారులను గ్రామస్తులను పట్టుకొని పరిశ్రమ యాజమాన్యం...**

అధికారులు నోటీసులు ఇచ్చిన గ్రామస్థులు రైతులు వచ్చి ఆందోళన చేసిన మా ఇష్టానుసారంగ వ్యవహరిస్తాం మేము చెరువుకు అడ్డుగా వేసిన గేట్‌ను తియ్యంఅంటూ పరిశ్రమ సిబ్బంది ప్రవర్తన పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. డీఈ శ్రీకాంత్ ఫోన్‌లో వారిని హెచ్చరించడంతో శనివారం ఉదయం తీసేస్తామని పరిశ్రమ వారు అనడంతో గ్రామస్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు. అనంతరం గ్రామ చెరువును రక్షించాలని స్థానిక ఎమ్మార్వో ఆంజనేయులు కి వినతి పత్రం అందజేశారు. సర్పంచి రాజనర్సింహ వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాచూర్ గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి



**వెల్దండ జనవరి 02 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, జర్నలిస్ట్ గంగదారి మల్లేష్ ముదిరాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచూర్ గ్రామం నుండి మండల కేంద్రానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీ,హైమాక్స్ లైట్లు,సీసీ రోడ్లు,దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రైతులకు సబ్సిడీ మీద స్ప్రింక్లర్ పైపులు మంజూరు చేయాలని కోరారు. విడతల వారిగా గ్రామ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారని మల్లేష్ తెలిపారు.

## వెల్దండ రామ్ నగర్ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- వార్డు సభ్యులు - సిర్సనగండ్ల శేఖర్**

**వెల్దండ జనవరి 02 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని 12వ వార్డులోని రాంనగర్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు, గుంతలు గుంతలుగా రోడ్డు ఉన్నందున కాలనీవాసులు వార్డు మెంబర్ అయిన శేఖర్‌కు తెలియజేశారు. వార్డు మెంబర్ సిరిసనగండ్ల శేఖర్ వెంటనే స్పందించి జెసిబి సహాయంతో తన సొంత డబ్బులతో చెట్లను తొలగించి గుంతల రోడ్డును గుంతలను పూడ్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జంగిలి ప్రసాద్, కాలనీవాసులు రామకృష్ణ, శేఖర్,చంద్రయ్య, భీమయ్య బిఆర్ఎస్ యువ నాయకులు బిట్టి వెంకటేష్, అనిల్,నాగిళ్ళ శివరాజ్,సురేష్, చరణ్, సాయికిరణ్, శ్రీకాంత్, శ్రీశైలం, కృష్ణ?, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఫిట్నెస్ సెంటర్‌ను పరిశీలించిన అభిమన్యు రెడ్డి

**రాజాపూర్ ,జనవరి 2(జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యువనేత అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ శారీరక మానసిక ద్రుఢత్వని కి ప్రత్యేకంగా ఫీట్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయ్యడం అభినందనీయం అని, స్వయం ఉపాధి దిశగా యువత ముందుకుసాగాలని, అభిమన్యు రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్‌లో పీట్‌నేస్ అనేది చాల అవసరమన్నారు. దీని వల్ల శరీరీకంగానే కాక మానసికంగా ద్రుఢంగా ఉంటారని తెలిపారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



**మల్దకల్ జనవరి 2 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మేకలసోంపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కోసం గురువారం గ్రామంలో భూమి పూజ చేశారు. గ్రామస్తులు విగ్రహం కోసం కలిసికట్టుగా ఏర్పాటు చేయడం సంతోషదగా విషయమన్నారు. త్వరలోనే విగ్రహాన్ని నిర్మాణం చేపట్టి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామ స్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయరాముడు, ఉపసర్పంచ్ శివ,వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామపెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పాలన ఆఫీసర్స్

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు - యం.చంద్రశేఖర్ గౌడ్**



**వెల్దండ జనవరి 02 (జనంసాక్షి) :** నూతన సంవత్సర సందర్భంగా గ్రామ పాలన ఆఫీసర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.చంద్ర శేఖర్ గౌడ్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన ఆఫీసర్స్ జిల్లా నాయకులు, గ్రామ పాలన ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## కాశగుడిషెల సర్పంచ్‌కు సన్మానం

**చేర్యాల (జనంసాక్షి) జనవరి 02 :** చేర్యాల మండలంలోని కాశగుడిషెల గ్రామ నూతన సర్పంచ్‌గా విజయం సాధించిన ఆసియా బేగం-అఖిల్‌లను శుక్రవారం గ్రామంలో యువజన సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లాలని కోరారు.






## యుటిఎఫ్ కాలమానిని .. ఆవిష్కరణ

**పాపన్నపేట, జనవరి 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాపన్నపేట, కుర్తివాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,శ్రీనివాసరావు,ఉపాధ్యాయుల చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ 2026 డైరీ,కాలమానిని ని ఆవిష్కరించారు. ఈసందరరేగా మండల అధ్యక్షుడు భూషణం మాట్లాడుతూ .. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగు న్యాయపరమైన చర్యలు చేపట్టి సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి రఫీక్,జిల్లా కార్యదర్శి శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆరు తడి పంటలు సాగు చేయాలి

**- మెదక్ ఏడిఏ విజయ నిర్మల**



**పాపన్నపేట, జనవరి 2 (జనంసాక్షి) :**
సింగూరు ఆయకట్టు ద్వారా ఈ ప్రాంతానికి యాసంగి కి సాగు నీరు సరఫరా ఉండదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్నదాతలు గమనించి ప్రత్యామ్నాయ పంటలు పండించే విధంగా క ృషి చేయాలని మెదక్ ఏడిఏ విజయ నిర్మల పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండలం పరిధి లోని లక్ష్మీనగర్,కొత్తపల్లి గ్రామాలలో వరి నారు పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తీవ్ర చలి నుండి వరి నారును ఏ పద్ధతులలో ఆరోగ్యంగా పెంపుదల చేయచ్చో రైతులకు వివరించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరాజు,విస్తరణ అధికారి జనార్దన్ ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2 (జనం సాక్షి):**
జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ వారియర్స్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండటం బాధాకరమని, అవగాహన లోపం, అత్యాశ, తొందరపాటు నిర?యాలే ఇందుకు ప్రధాన కారణాలని తెలిపారు. కావున విద్యావంతులు, యువత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం కలిగిన వెంటనే పోలీస్ లను సంప్రదించాలని జిల్లా పోలీసులు సూచించారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, తెలియని యాప్స్ డౌన్‌లోడ్ చేయరాదని, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.



# నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి







**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**తెలంగాణ రాష్ట్రంలో విద్యలో జిల్లాను మొదటి స్థానంలో ఉండాలి**

**శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**

**11 కోట్ల రూపాయలతో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి పూజ**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 2 (జనం సాక్షి):**
నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. జిల్లాలోని హవేల్ ఘనపూర్ మండలంలోని డైట్ కళాశాల వద్ద రూ. 11 కోట్లతో నిర్మించనున్న నూతన డైట్ కళాశాల భవనానికి హాస్టల్ మెస్ లకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావులు శుక్రవారం భూమి పూజ చేశారు. మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నాణ్యమైన ఉపాధ్యాయులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు. ఉపాధ్యాయ వ ృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయ వ ృత్తి వల్ల సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా నూతన భవన నిర్మాణం జరిగి తరగతులు మొదలు కావాలని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లో మాట్లాడుతూ మెదక్ జిల్లా లో 11 కోట్ల రూపాయలతో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా ను విద్యలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. చదువుకోవడం వల్లనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, చదువుకోవడం వల్ల మానవ వికాస%శీ% జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డైట్ కళాశాల ఉపాధ్యాయలను తయారు చేసే కారా?నా కావాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి నూతన భవనాన్ని అందించే ప్రణాళికలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి.డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధా కిషన్, హవేలీ ఘన్పూర్ సర్పంచ్. సాయిలు పాల్గొన్నారు.

## అందుబాటులో యాసంగికి సరిపడా యూరియా






**- మండల వ్యవసాయ అధికారి ఏ డాకేశ్వర్ గౌడ్**

**చిన్నంబావి జనవరి 2 జనం సాక్షి**
యాసంగి పంటలకు సరిపడ యూరియా అందుబాటులో కలదు. చిన్నంబావి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా మీయొక్క పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు తీసుకెళ్లి యూరియా బస్తాలు తీసుకోగలరు. యూరియా సరఫరా అనేది నిరంతరం ప్రక్రియ యాసంగిలో సాగు చేసే పంటల విస్తీర్ణాన్ని బట్టి మండలానికి 1850 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగింది. కనుక రైతులు సింగిల్ విండో సొసైటీ, ఆగ్రో సెంటర్స్ మరియు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్ లో నుండి తీసుకొనగలరు. ఫర్టిలైజర్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకోబడును అని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ డాకేశ్వర్ గౌడ్ అన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ఎస్సై నారాయణ గౌడ్**

**చిన్నశంకరంపేట జనవరి 2 (జనం సాక్షి)**
ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్ఐ నారాయణ గౌడ్ వాహనదారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మెదక్– చేగుంట రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, పాదాచార్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరియు పనిచేసే వర్గం ప్రభావితమవుతున్న నేపథ్యంలో, వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం,



ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరమని తెలిపారు.

## సిర్గాపూర్ వార్డెన్ కిషన్ నాయక్ సస్పెండ్



**నారాయణఖేడ్: జనవరి 02 (జనం సాక్షి)**
సిర్గాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ పి. కిషన్ నాయక్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య సస్పెండ్ చేశారు. గురువారం సిర్గాపూర్ హాస్టల్లో వచ్చి మద్యం తాగి విద్యార్థులకు ఇష్టానుసారంగా మాట్లాడడం తోపాటు నాణ్యమైన భోజన అందించడంలో నిర్లక్ష్యం ,15 రోజుల నుంచి విద్యుత్ సరఫరా బందు చేయడంతో పాటు, నీళ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్టల్ పైనుంచి విద్యార్థులకు పడి వేస్తానని విద్యార్థులకు బెదిరించడంతో పాటు రోజు మద్యం తాగి ఇబ్బందులకు గురి చేయడంతో గురువారం రాత్రి రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో శుక్రవారం అధికారులు హాస్టల్లో పరిశీలించి విద్యార్థుల గురించి సమస్యలు తెలుసుకుని సంగారెడ్డి కలెక్టర్‌కు తెలపడంతో సస్పెండ్ చేశారు.

# మునిసిపల్ ఓటరు జాబితాలో తప్పులు సవరించాలి



- మునిసిపల్ కమిషనర్‌కు బీజేపీ వినతిపత్రం

**హుస్నాబాద్, జనవరి 2 , జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణంలోని మునిసిపల్ ఓటరు జాబితాలో ఉన్న తప్పులను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ నాయకులు మునిసిపల్ కమిషనర్ మల్లికార్జునకి వినతిపత్రం అందజేశారు. రానున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో కమిషనర్ కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శించగా, బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని 20 వార్డులకు సంబంధించిన ఓటరు జాబితాను క్షుణ?ంగా పరిశీలించారు.

ఈ పరిశీలనలో అనేక తప్పులు ఉన్నట్లు గుర్తించినట్లు వారు తెలిపారు. చనిపోయిన వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగుతుండటం, వివాహం అయి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి ఓట్లు తొలగించకపోవడం, డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివసిస్తున్న వారి ఓట్లు పాత వార్డులలోనే ఉండటం వంటి లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్త కాలనీల్లో నివసిస్తున్న పలువురు ఓటర్ల పేర్లు ఏ వార్డులో చేర్చారో స్పష్టత లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 20 వార్డులలో ఓటర్ల సంఖ్యలో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయని, ఒక వార్డులో 1094 ఓట్లు ఉండగా మరో వార్డులో కేవలం 800 ఓట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ విధంగా మొత్తం ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని పేర్కొంటూ, వెంటనే సవరణ చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్, పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, కాదాసు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్య పై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరువు జనవరి 2 (జనం సాక్షి)** జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్య పై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ టి యు డబ్ల్యు జే హెచ్ 143 చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం పోరాటం చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వివరించారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని వివరించారు. ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని, ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై శాసనసభలో చర్చించి ప్రభుత్వానికి తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులపై కోత విధిస్తూ జారీ అయిన జీవో 252 ను సవరించి, జర్నలిస్టులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీను, కిశోర్,మన్నె కుమార్, ప్రేమ్ కుమార్,మదన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా నుండి పోలేపల్లె సెజ్‌కు ప్రవేట్ బస్సు

- ప్రారంభం చేసిన సర్పంచ్ ఆగారం పద్మమ్మ




**ఖిల్లా ఘనపురం, 02, జనవరి, (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం నుండి పోలేపల్లి సెజ్ జీవనోపాధి కోసం ఫార్మర్ కంపెనీల్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు కొత్తగా పనికి వెళ్ళబోతున్న వారికీ ఖిల్లా సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో గ్రామం నుండి షిఫ్ట్ వైస్‌గా బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు, నిరుద్యోగులు, యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని ఖిల్లా సేవ సమితి సభ్యులు రాగిరి పెద్ద రాజు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ గ్రామం నుండి బ్రతుకుదేరువు కోసం నిత్యం జడ్చర్ల పోలేపల్లి సెజ్‌కు చాలా మంది వెళ్లి వస్తున్నారు సిఫ్ట్ వైస్‌గా అక్కడికి వెళ్లాలంటే ప్రయాణం చాలా ఇబ్బందిగా మారింది పోలేపల్లి ఫార్మా కంపనిలో ఎచ్.ఆర్.గా పనిచేస్తున్న రాగిరి పెద్ద రాజు తిరుపతయ్యలు ఇక్కడ స్థానికులే కావడంతో పని చేస్తున్న ఉద్యోగులకు కొత్తగా పని చేసే వారికీ ఈ బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆగారం పద్మమ్మ, రాగిరి పెద్ద రాజు, రాగిరి తిరుపతయ్య, రాగిరి శ్రీనివాసులు, కోరిగేలా గోపాల్, కుంచరపు శివ, ఉప సర్పంచ్ గోనెలా మంజుల, బి. ఆర్. ఎస్. పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చి గౌడ్, లచ్చి రెడ్డి, క్యామా శ్రీరాములు,మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, బుచ్చి బాబు గౌడ్, రాజు,వార్డు సభ్యులు ప్రతాప్, లింగ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరును రాష్ట్రస్థాయిలో తెలిసే విధంగా అరుదైన గౌరవం దక్కించుకున్న పోలీస్ యం నాగరాజు

**మానవపాడు, జనవరి 2 (జనం సాక్షి)**



జోగులంబ గద్వాల జిల్లా, మానవపాడు గ్రామానికి చెందిన..యం నాగరాజుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఇచ్చే సేవా పథకము కి ఎంపిక చేసిన పోలీసు అధికారులు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మానవపాడు గ్రామ నివాసి అయిన యం నాగరాజు ను విధినిర్వాహణలో అంకితభావం, సేవాగుణం, పట్టుదల, కృషి ప్రతిభను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఇచ్చే సేవా పథకంకు మన గ్రామానికి చెందినటువంటి హెడ్ కానిస్టేబుల్ యం నాగరాజును ఎంపిక చేయడం చాలా సంతోషకరమని గ్రామస్తులు అభినందిస్తూ ప్రశంసిస్తున్నారు. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సేవా పథకంకు రాష్ట్రస్థాయిలో పద ఐదు మందిని ఎంపిక చేయగా, ఇందులో మానవపాడు మండల కేంద్రానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ యం నాగరాజు ఉండడం ఆయనకు అరుదైన గౌరవం దక్కిందని, పుట్టిన ఊరు ను రాష్ట్రస్థాయిలో తెలిసే విధంగా చేసినా ఆయనను గ్రామ ప్రజలు పెద్దలు అధిక సంఖ్యలో ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని ప్రజలు, తదితరులు అన్నారు.

# కాంగ్రెస్ నాయకుల వార్డు బాట

**భూత్పూర్ జనవరి 02(జనంసాక్షి):** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు,వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కార మార్గం చూపడానికి వార్డు బాట కార్యక్రమం చేపట్టినట్లు పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ అన్నారు.శుక్రవారం మున్సిపాలిటీలోని 9వ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి నవీన్ పర్యటించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, గత పాలనలో వార్డులు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అధికారుల సమన్వయంతో ఎమ్మెల్యేతో మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు, పద్మ, నరేందర్, లాలూ,మట్టి ఆనంద్,మల్లేష్, రాజేష్,వంశీ,ధనంజయ్ యాదవ్, వినయ్,ముస్తఫా ,బాబా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును, సమాజాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించే వారే ఉపాధ్యాయులు

- నూతన సర్పంచు డాక్టర్ హుస్సేన్

**మానవపాడు జనవరి 2 (జనం సాక్షి)** జోగులంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. అమరవాయి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రార్ధన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ హుస్సేన్ పాల్గొన్నారు. స్కూల్లో ప్రార్థన అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన అమరవాయి గ్రామ సర్పంచు హుస్సేన్‌ను ఉపాధ్యాయులందరూ ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, స్కూల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు నిరంతరము కృషి చేస్తానని సర్పంచు హుస్సేన్ అన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరము కృషి చేస్తానని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, మాధవి, మూర్తి, రాజశేఖర్, అటెండర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## హెల్మెట్ ఉన్నవారికి సన్మానం లేని వారికి గులాబీ పువ్వుతో హెల్మెట్ పెట్టుకోవాలని సూచన

### - పోలీసుల వినూత్న తనిఖీలు

**తూప్రాన్ జనవరి 2 (జనం సాక్షి):** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో హెల్మెట్ ధరించిన వారికి కాలువతో సన్మానం ధరించని వారికి హెల్మెట్ హెల్మెట్ ధరించాలంటూ తూప్రాన్ ఎస్ఐ శివానందలు తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నర్సాపూర్ చౌరస్తాలో వాహనదారు లకు పలు సూచనలు చేశారు. హెల్మెట్ ధరించిన వారికి శాలువాతో సన్మానం హెల్మెట్ ధరించిన వారు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి అంటూ గులాబీ పువ్వుతో అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయని అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అంటూ సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ప్రధాన రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు మలిగే సమయంలో ముందు వెనుక చూసుకోవాలని రోడ్డు భద్రతపై ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టు జ్యోతి ఏఎస్ఐ వాణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సర్పంచ్ల ఫోరం

### - కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి జనవరి 02,(జనంసాక్షి) :** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కౌడిపల్లి గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మండల సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు మెజారిటీగా మద్దతు ఇవ్వడంతో చంద్రం కృష్ణ గౌడ్ ఏకగ్రీవంగా ఫోరం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అదే సమయంలో మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో సర్పంచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటానని, ఒక్క ఫోన్ కాల్ చేస్తే సమస్యను పరిష్కరించే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యక్షులుగా బోయిని వీరయ్య, సదాశివపల్లి మాలోత్ రమేష్ నాయక్, మర్రిచెట్టు తండా, ప్రధాన కార్యదర్శి: గొల్ల శేకులు, బూర్గుగడ్డ, కోశాధికారి: సాలె పద్మ వెంకటేశం,ముస్త్రాజ్ పల్లి, సంయుక్త కార్యదర్శి: కోడూరి రాములు,కన్నారం, ప్రచార కార్యదర్శి: ధరావత్ రాజు నాయక్,కుషన్ గడ్డ తండా, కార్యవర్గ సభ్యులు: లక్ష్మీ కుమార్ (వెంకటాపూర్ ఆర్), మూడ్ ధన్ సింగ్ (కొత్త చెరువు తండా), బాంచా దుర్గమ్మ నాగభూషణం (రాజీపేట), కుర్మా స్వప్న శేకులు (రైలాపూర్), కాట్రోథ్ శోభా హరి సింగ్ (జాజితాండ), కేతావత్ శ్యామిలి పరములాల్ (లింగంపల్లి తండా)గా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రం దుర్గా గౌడ్, పుండరీకం గౌడ్, ఓం ప్రకాష్, కౌడా శ్రీనివాస్ గుప్త, వెంకటేశం గుప్తా, మల్లికార్జున్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్, కుర్మా లక్ష్మణ్, ఉపసర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్, అలాగే వెంకటేశ్వరరావు, పాం శేఖర్, మల్లేశం, ఎగేల్లి నాగరాజు, రమేష్, బచ్చలి నాగరాజు, మంగళి అశోక్ నాయి, వీరేశ్ గౌడ్, వంజరి శ్రీకాంత్, సుధాకర్, సురేష్, పోచయ్య, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణగౌడ్, నిత్యం మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసే విలేకరులను గౌరవించి కౌడిపల్లి మండల స్థాయి విలేకరులకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## లంబాడీల ఐక్య వేదిక లైవ్ జోనల్ ఇంచార్జ్‌గా గుగులోతు లక్‌పతి నాయక్ నియామకం



**హుస్నాబాద్, జనవరి 2 (జనం సాక్షి):** లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ కుమార్ జాదవ్ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం పెద్దతండ గ్రామానికి చెందిన గుగులోతు లక్‌పతి నాయక్‌ను లంబాడీల ఐక్య వేదిక – లైవ్ జోనల్ ఇంచార్జ్‌గా నియమిస్తూ అధికారిక నియామక, బాధ్యతా పత్రాలు జారీచేశారు. ఈ నియామకం ద్వారా వేములవాడ జోన్ పరిధిలోని సిద్ధిపేట, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల బాధ్యతలు గుగులోతు లక్‌పతి నాయక్ గారికి అప్పగించబడినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నియామక పత్రాలను ఆయనకు అందజేశారు. గుగులోతు లక్‌పతి నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ కుమార్ జాదవ్‌కి, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లంబాడీల ఐక్య వేదిక లక్ష్యాలు, జాతి ప్రయోజనాలు, హక్కుల సాధన దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు.

## ఆర్థికసాయం... అందజేత



**పాపన్నపేట, జనవరి 2 (జనంసాక్షి) :** మండల పరిధి లోని పాత లింగాయిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో పీరమ్మ మరణించారు. శుక్రవారం గ్రామ కాంగ్రెస్ శ్రేణులు బాధిత కుటుంబ సభ్యులకు రూ. 15.000 ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నిమ్మలగారి సిద్దప్ప మాట్లాడుతూ .. పేద బలహీన వర్గాల వారికి అండగా నిలుస్తామన్నారు. ఉపసర్పంచ్ నీరుడి రాజు,పార్టీ అధ్యక్షుడు దస్తయ్య,సెక్రటరీ సిద్దిరాములు,వార్డు సభ్యులు రామరాజు,రాములు,రవికుమార్ తదితరులు ఉన్నారు.

## మంగళ హరతులు .. విశేష పూజలు

### - వైభవంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా



**పాపన్నపేట, జనవరి 2 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శుక్రవారం పౌర్ణమి పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ప్రతిష్టించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మంగళ హరతులు .. భక్తి గీతాలతో పల్లకీ ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మాతను దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.



## విద్యార్థులకు యూనిఫాం పంపిణి చేసిన సర్పంచ్ దాసరి వెంకటమ్మ

**మాగనూరు జనవరి 2 (జనం సాక్షి)** మండల పరిధిలోని నేరడగం గ్రామం లోని ఎస్సి రెండవ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ దాసరి వెంకటమ్మ. చిన్నారులకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు, పిల్లలకు పౌష్టికాహారం, గర్భిణులకు పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్ సుశీలమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్‌లో ఉన్న నీటి సమస్య, కాంపౌండ్ వాల్ సమస్య గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు డి ప్రకాష్, గుడిసె నరసింహ, వెంకటేష్, వెంకమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన సర్పంచ్ కృష్ణ గౌడ్

**కౌడిపల్లి జనవరి 02,(జనంసాక్షి)** కౌడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ చంద్రం కృష్ణగౌడ్, ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు గ్రామంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. గ్రామంలో మంజూరైన, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కౌడిపల్లి గ్రామానికి మొత్తం 32 ఇండ్లు మంజూరు కాగా అందులో ప్రస్తుతం 18 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని మరో ఏడు ఇండ్లు రెండు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అలాగే మరో ఏడు ఇండ్లు ఇతర కారణాలవల్ల నిలిచిపోయాయని వాటిని కూడా అధికారులతో చర్చించి పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని అన్నారు. అందరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో చర్చించారని ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేక ఇబ్బందులు పడేవారు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే కాంట్రాక్టర్‌తో చర్చించి ఇందిరమ్మ ఇండ్లకు వచ్చే బిల్లుతో ఇల్లు పూర్తి చేసే విధంగా నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చాడు. అలాగే గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి గ్రామంలో మంచినీటి సమస్యను నల్లాలు ఇంటింటికి ఏలా అందుతున్నాయి ప్రతి ఇంటికి స్వయంగా తిరిగి చూసి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు చెప్పాలని సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మక్బుల్, మురళి నాయక్, రమేష్ నాయక్, దేవేందర్, గుడ్డంల లక్ష్మి శరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, వెంకటేశ్వరరావు, రాగుల భూమయ్య నాగరాజ్, సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్, అశోక్, వీరేష్ గౌడ్, సాకలి డాకయ్య, ఏసు, శేఖర్,యువకులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యమ నేతను విమర్శిస్తే సహించం

బీజేపీ పోరాటంతోనే ప్రాథమిక చికిత్స ప్రారంభం
కాంగ్రెస్ ది చౌకబార్ రాజకీయం
చెల్లని రూపాయి కనుకనే శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు
కాంగ్రెస్ పై బిజెపి నాయకుల మండిపాటు



**నారాయణపేట జనవరి 2 (జనం సాక్షి):** ఉద్యమాల నేత నాగు రావు నామాజీని విమర్శిస్తే సహించేది లేదని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,ప్రధాన కార్యదర్శి నక్క సత్య నారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు మణిశంకర్ హెచ్చరించారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సదరు కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులపై చౌకబారు నిందలు చేస్తే సహించం అన్నారు. డిడిసి మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఏ హోదాలో ప్రభుత్వ అధికారిక కార్యక్ర మాలలో సమీక్ష నిర్వహిస్తారు అని ప్రశ్నిస్తే దానికి సమాధానం ఇవ్వకుండా కాలం చెల్లిన నాయకులు తమ్ముడిని మునిసిపల్ చైర్మన్ చేయాలనుకుంటున్నాడని అంటూ ప్రగల్బాలు పలకడం విచిత్రంగా ఉందన్నారు. ప్రోటోకాల్ తెలియని కాంగ్రెస్ నాయకులు బిజెపి గురించి మాట్లాడతారా? అంటూ మండిపడ్డారు. పూటకో పార్టీ గంటకో కండువా మార్చి విలువలకు తిలోదకాలు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్‌కే నోచుకోలేని మీ నాయకుడి నైతికత గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. కానీ మా నాయ కుడు నాగురావు ఎన్ని ప్రలోభాలు చూపిన ఎన్ని ఆశలు చూపిన మొక్కవోని దీక్షతో ఒకే పార్టీలో ఉండి విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలవడం జరిగిందన్నారు. రిజర్వేషన్ ప్రక్రియనే పూర్తి కాలేదని ఎలక్షన్ గెలవకుండా తమ్ము డిని చైర్మెన్ ఎట్లా చేస్తరు అన్నా కనీస జ్ఞానం కాంగ్రెస్ నాయకులకు లేకపోవడం విడ్డూరం అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని నాటకాలు ఆడిన ఎన్ని జిమ్మిక్కులు చేసిన నారాయణపేట మున్సిపల్ చైర్మన్ సీటును బిజెపి దక్కించుకోవడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ కి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి



**నారాయణపేట జనవరి 2(జనం సాక్షి):** నారాయణపేట మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని 2వ వార్డు సభ్యుడు బల్ల అనిల్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు సరి పడ బాత్రూంలు, మరు గుదొడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయ కులు బొక్క నరసింహ. గోవింద్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు డైరీ, కాలెండర్ ఆవిష్కరించిన డిఇఓ



**నారాయణపేట జనవరి 2(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పిఆర్‌టియుటిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి డిఈఓ గోవింద రాజులు, సిబ్బందికి శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ సంఘం 2026 సంవత్సర క్యాలెండర్ను డిఇఓ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగి నిరంతరము ప్రభుత్వాల తో చర్చించి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు సంఘం ముందుంటుందని అన్నారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో పిఆర్‌టియుటిఎస్ సంఘము ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు సంఘం కృషి చేయడము అభినందనీయమని అన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనలో సంఘ సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేస్తున్నారని అందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి ఇప్పటి వరకే తాము అడిగిన వేసవి సెలవులలో శిక్షణ పొందిన ఉపాధ్యా యుల ఆర్జిత సెలవుల ఉత్తర్వులు, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సెల వులలో విధులు నిర్వహిం చిన వారికి సిసిఎల్ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని మరొకసారి విజ్ఞప్తి చేయగా డీఈఓ సైన్స్ ఫెయిర్ ముగియగానే కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. కార్యాలయం నుండి రావలసిన వాటిని వెంటనే పూర్తి చేస్తామని అన్నారు.గత సంవత్సరము కంటే మెరుగ్గా ఈ సంవత్సరము 10 వ తరగతి ఫలితాలు 100% విద్యార్థులు సాధించే లా అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి బాలాజీ , ఏ ఎమ్ ఓ విద్యాసాగర్ , సెక్టోరియాల్ అధికారి నాగా ర్జున రెడ్డి, జిసిడిఓ సంగీత నారాయణపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రఘువీర్, ఎం జనార్ధన్, దామరగిద్ద మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు సత్య నారాయణ రెడ్డి, రమేష్, ఉట్కూర్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, రాష్ట్ర జిల్లా బాధ్యులు కే శ్రీనివాస్, నరేష్, పి అనిల్ కుమార్,సత్యపాల్, మహేష్ కుమార్ కళ్యాణి, నరసింగ రావు, రాములు, సాయప్ప, భాగ్యరాజ్,శ్రీనివాస్ బాలాజీ, అరవిందు కుమార్, వెంకట్రాములు, సలాం, సాదిక్ వెంకటేశ్వర్లుశంకర్ పెద్ద మొత్తంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండా ఎగరవేస్తాం

మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్

**తూప్రాన్ జనవరి 2( జనం సాక్షి):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తూప్రాన్ మున్సిపాలిటీ పై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని 16 వార్డుల్లో మెజార్టీ వార్డులు గెలుచుకొని చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని మెదక్ పార్లమెంటరీ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి కార్యాలయంలో తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్న గారికి జానకిరామ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ మాజీ కౌన్సిలర్ జమాల్పూర్ నర్సోజీ, తూప్రాన్ మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, పాల్గొని మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల వారీగా అభ్యర్థులను రిజర్వేషన్ల ప్రక్రియ గురించి సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో తూప్రాన్ లో అన్ని పార్టీలకంటే బీజేపీకే ఓట్లు అధికంగా వచ్చాయని బిజెపికి వేయడానికి కార్యకర్తల సిద్ధంగా ఉన్నారని గట్టిగా ప్రయత్నం చేస్తే 10కి పైగా స్థానాలను కై వసం చేసుకుంటామన్నారు., ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదగిరి, తాటి విట్టల్ మహేష్ గౌడ్ సిద్ధిరాములు యాదవ్ నరసిం హా రెడ్డి, యూత్ నాయకులు చిన్న లింక్ కార్తీక్ గౌడ్ పోచెందర్ సురేష్ గౌడ్, పోతరాజు శరత్ సాయిబాబా, ఆడెపు మధుసూదన్, పల్లె సిద్ది రాములు మల్లేష్ యాదవ్ సంతోష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అఖండ భజన

టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జయా గుణ చైతన్య రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి టౌన్ జనవరి 02 (జనం సాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా అఖండ భజన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వాసవి ఆలయ కమిటీ చైర్మెన్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జయా గుణ చైతన్య రెడ్డి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలోలో నిర్మల జగ్గారెడ్డి, గుణ చైతన్య రెడ్డిలను సత్కరించారు. కరణ్ గజేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన భజన కార్యక్రమం భక్తులను అలరించింది. వాసవి మాతా ఆలయానికి భూమిని ఇచ్చిన దాతలతో వివరాలతో కూడిన శిలాఫలకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. దాతలను సత్కరించారు.

